తెలంగాణ భవితకు కేసీఆర్ భరోసా

- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- 54వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

నయీంనగర్, అక్టోబర్ 30 : తెలంగాణ భవితకు సీఎం కేసీఆర్ భరోసా అని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గ్రేటర్ 54వ డివిజన్‌లో సోమవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఎన్నికల వేళ ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తున్నాయన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు గతంలో ఏం అభివృద్ధి చేశాయో ప్రజలకు చెప్పలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మళ్లీ భారీ మెజార్టీతో గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు. ప్రజలు అవగాహనతో ఆలోచించి, ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్, కార్పొరేటర్ గుంటి రజితా శ్రీనివాస్, నాయకులు కరుణాకర్, బాబు రావు, మోహన్, కేశోజు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ : 54వ డివిజన్‌లో దాస్యం వినయ్‌భాస్కర్‌కు హారతి పడుతున్న మహిళలు

బాధిత కుటుంబానికి పరామర్శ

హనుమకొండ చౌరస్తా : గ్రేటర్ ఐదో డివిజన్‌కు చెందిన బాసాని తేజోరమ్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తేజోరమ్మ కొడుకు బాసాని ప్రకాశ్‌ను ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, డివిజన్ అధ్యక్షుడు బొల్లెపెల్లి చందర్ పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న బండా ప్రకాశ్, మేయర్ సుధారాణి

'పశ్చిమ'లో గులాబీ జెండా ఎగురడం ఖాయం

గిర్మాజీపేట, అక్టోబర్ 30 : పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ గెలవడం, గులాబీ జెండా ఎగరడం ఖాయమని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. సోమవారం సాయంత్రం 29వ డివిజన్ రామన్నపేటలో మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే దాస్యం గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ పాలన శ్రీరామరక్ష అని అన్నారు. అభివృద్ధి నిరోధకులను దగ్గరికి రానివొద్దన్నారు. ప్రజా సంక్షేమ బీఆర్ఎస్ ప్రభుత్వం వైపే ప్రజలందరూ ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, కల్పలత సూపర్‌బజార్ వైస్‌చైర్మన్ ఎండీ షఫీ, రాచర్ల రాము, వాడిక నాగరాజు, పూజారి కుమారస్వామి, తాళ్లపల్లి రమేశ్, గట్టు చందు, రాజు, రామగిరి ముఖేశ్, మాల్వే రాజు, సబ్బాని రాజు పాల్గొన్నారు.

బహుమతులు అందుకుంటున్న విజేతలు

నిట్‌లో హ్యాకథాన్ ఇన్నోథోన్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 30 : వరంగల్ నిట్ క్యాంపస్‌లో పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల్లో భాగంగా హిటాచీ ఎనర్జీ కంపెనీ నిరంతరం అభివృద్ధి చెందుతున్న శక్తి అవసరాలపై పనిచేయడానికి, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి నిట్‌తో భాగస్వామ్యం చేసుకుంది. కొన్నేళ్ల క్రితం రీసెర్చ్ అండ్ మాస్టర్స్ స్టడీస్‌ను సులభతరం చేసేందుకు హిటాచీ ఎనర్జీ నిట్ క్యాంపస్‌లో 'స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్ ల్యాబ్'ని ప్రారంభించింది. ఈ క్రమంలో 'అందరికీ శక్తి భవిష్యత్తు' అంశంపై ఈ నెల 28, 29న వినూత్న హ్యాకథాన్-ఇన్నోథోన్-2023 నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో అండర్ గ్రాడ్, మాస్టర్స్ అండ్ పీహెచ్‌డీ విద్యార్థులు 27 టీమ్‌లతో 122 మంది పాల్గొన్నారు. ఒక్కో డొమైన్‌లో ముగ్గురు విజేతలకు సోమవారం ట్రోఫీలు, నగదు రివార్డులు, సర్టిఫికెట్లు అందించారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ కాళీ ప్రసాద్

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ కాళీప్రసాద్ బాధ్యతల స్వీకరణ

వరంగల్, అక్టోబర్ 30 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ కాళీప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని కిర్లోస్కర్ ఐఎంఏ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వీ అశోకన్ సమక్షంలో ఆయన రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాళీప్రసాద్ మాట్లాడుతూ ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. అసోసియేషన్ ప్రతిష్ట, డాక్టర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాళీప్రసాద్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రదీప్‌రెడ్డి, బీఎన్ రావు, విజయరావు, రాజేంద్రకుమార్ యాదవ్, సంపత్‌రావు, పుల్లారావు, యశ్వంత్‌రెడ్డి, అప్పాల సుధాకర్, సంధ్యారాణి, గట్టు శ్రీనివాసులు, జగన్మోహన్‌రావు, మహ్మద్ అలీమ్, జగదీశ్వర్‌రెడ్డి, శేషుమాధవ్, సుదీప్, బాలాజీ, అశోక్‌రెడ్డి, శ్రీధర్‌రాజు, భాగ్యలక్ష్మి, సంధ్యారాణి, మోహన్‌రావు, ప్రవీణ్, కస్తూరి ప్రమీల, సంధ్యాహరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

హనుమకొండ, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని 30వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ సతీమణి దాస్యం రేవతితో పాటు మహిళలు, బీఆర్ఎస్ శ్రేణులు అడ్వకేట్స్ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ పాలనలో తొమ్మిదిన్నర ఏండ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు అండగా నిలిచి, కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు అనిల్, రఘు, జూకంటి రాము, జూకంటి లక్ష్మణ్, చేపూరి మౌనిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్స్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న దాస్యం రేవతి, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు

భద్రకాళీ బండ్‌పై బెటాలియన్ సిబ్బంది సంగీత ప్రదర్శన

బ్రాస్ బ్యాండ్ ప్రదర్శన నిర్వహిస్తున్న సిబ్బంది

న్యూశాయంపేట, అక్టోబర్ 30 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా భద్రకాళీ బండ్‌పై 4, 5వ బెటాలియన్ బ్రాస్ బ్యాండ్ సిబ్బంది సంగీత కళాప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమాండెంట్ డీ శివప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసరావు, జయరాం, రాంబాబు, సోమని, సిబ్బంది పాల్గొన్నారు.

వినయ్‌భాస్కర్‌కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

మడికొండ, అక్టోబర్ 30 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రామంచ సారంగపాణి తెలిపారు. కాజీపేట మీడియా పాయింట్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల ఆర్థికాభివృద్ధికి దాస్యం వినయ్‌భాస్కర్ కృషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో గడపగడపకూ అందజేస్తున్నారన్నారు. మాదిగ రాజకీయ పోరాట సమితి, మహాజన పోరాట సమితి తరపున తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎల్ రమేశ్‌కుమార్, బొక్కల వెంకటస్వామి, గద్దెల కుమార్, చిరంజీవి, సంపత్, జెరిపోతుల విల్సన్, జెరిపోతుల కరుణాకర్, కట్కూరి దిలీప్, అరుణ్‌కుమార్, వినయ్, అజయ్, అనురాగ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామంచ సారంగపాణి

వెంకయ్య నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న ఈసం నారాయణ

కేయూ జంతుశాస్త్ర విభాగం పాత్యప్రణాళికా అధ్యక్షుడిగా నారాయణ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 30 : కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగం నూతన పాత్యప్రణాళికా అధ్యక్షుడిగా ప్రొఫెసర్ ఈసం నారాయణను నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టీ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ వెంకయ్య పదవీ కాలం పూర్తికావడంతో ఆయన స్థానంలో ఆయనను నియమించారు. ఈసం నారాయణ 2007లో విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యుడిగా ప్రవేశించారు. ఆయన పర్యవేక్షణలో నలుగురు డాక్టరేట్ పొందారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో 42కు పైగా పత్రాలు సమర్పించారు. ఆయన కేయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, జంతుశాస్త్ర విభాగాధిపతిగా, ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకుడిగా, అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా పనిచేశారు. ప్రస్తుతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

లయంలో పూజలు చేస్తున్న జానపద గాయకులు, నృత్య కళాకారులు ఝాన్సీ, సౌమ్య తదితరులు

వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 30 : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రేశ్వరస్వామికి లఘున్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమంలో ప్రముఖ జానపద గాయకులు, కూచిపూడి నృత్య కళాకారులు జిమ్మిడి ఝాన్సీ, సౌమ్య పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కాగా, ఆలయ నాట్యమంటపంలో వారు నృత్యప్రదర్శన చేసినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. వారు అనేక జానపద ఆల్బమ్స్ చేసినట్లు చెప్పారు. వారి వెంట అక్కనపల్లి అరవింద్, భరత్, మాడిశెట్టి చందు, బంటి, జయపాల్ ఉన్నారు.